# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

■ వివిధ కార్యక్రమాల్లో వక్తలు

కుంటాల, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ ఆప్క గజ్జారాం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం మాట్లాడారు. మహిళా సాధికారత సాధించడానికి ఆర్థికంగా బలోపేతం కావడానికి సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ఎంపీపీ మౌనికా నవీన్, ఎంపీటీసీ సునందా గిరీష్, కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీడీవో రహీం, ఏవో సోమలింగారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి విశారద, మండల సమాఖ్య అధ్యక్షురాలు బ్యాగరి లక్ష్మి, ఏపీఎం అశోక్, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కుంటాల: మహిళా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీపీ, అధికారులు

### దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్ కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ సంతపూరి శారద, ఎంపీటీసీ భాగ్యలక్ష్మిని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రమేశ్, ఏఈవో తిరుపతి, ఏపీఎం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### కుభీర్ మండలంలో..

కుభీర్, మార్చి 7: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మెహిందీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఐకేపీ ఏపీఎం రమేశ్ మాట్లాడుతూ ప్రతి మహిళా ఓటు హక్కుపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతిభ చూపిన మహిళలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఏపీఎం రమేశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బీ.లక్ష్మి, సీసీలు సరస్వతి, వీవోఏలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

### సోన్ మండలంలో..

సోన్, మార్చి 7: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గంగాదేవి మండల సమాఖ్య సభ్యులు స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా డీఆర్డీవో విజయలక్ష్మి ఈ పోటీలను ప్రారంభించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గులను వేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో సురేశ్, ఏపీవో మంజుల, ఏపీఎం గంగామణి, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న డీఆర్డీవో, మహిళలు



దస్తురాబాద్ : సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు



సోన్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

### భైంసా మండలంలో..

భైంసా, మార్చి 7: పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఏపీపీ అరుణ, ప్రిన్సిపాల్ సుధాకర్, గంగాధర్, సరస్వతి, సుభాష్, యోగా నిర్వాహకురాలు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద, మార్చి 7: మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీపీ అడ్వాల పద్మ, మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ముగ్గుల పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఏపీఎం వాణిశ్రీ, ఐకేపీ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్ (జీ) మార్చి 7: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళాదినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఎంపీడీవో తుల పుష్పలత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని సూచించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి గొల్లమాడకు చెందిన వీఏవో కవిత, రెండో బహుమతి మీనా, అక్షర, లక్ష్మి, సంస్కృతి, ప్రోత్సాహక బహుమతులను గెలుపొందారు. సీనియర్ అసిస్టెంట్ అనంత విశ్వేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

### నిర్మల్‌లో..

నిర్మల్ టౌన్, మార్చి 7: మహిళల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా నాయకులు పోశెట్టి, కమిటీ సభ్యులు సురేశ్ అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. నాయకులు దేవిక, లావణ్య, రమ్య, తేజ, చిత్ర, ప్రేమల, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగినా పరీక్ష రాసిన విద్యార్థులు



అంబులెన్స్‌లో వచ్చిన విద్యార్థులు

లోకేశ్వరం, మార్చి 7: ధర్మోరా గ్రామానికి చెందిన సల్మాన్, మహేశ్ మంగళవారం రాత్రి బైక్ పై వెళ్తుండగా అదుపు తప్పి కింద పడ్డారు. దీంతో సల్మాన్ కాలు విరుగగా.. మహేశ్‌కు గాయాలయ్యాయి. వీరిద్దరినీ స్థానికులు మండల కేంద్రంలోని రాజన్న ఆదిత్య హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంత రం నిర్మల్ పట్టణంలోని శ్రీ ఆదిత్య సూపర్ స్పెషాలిటీ దవాఖానకు అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి సల్మాన్ కాలు విరిగిందని గుర్తించారు. అదే రోజు రాత్రి 11 గంటలకు సర్జరీ చేసి రాడ్స్ వేశారు. మహేశ్‌కు మాములుగా చికిత్స అందించారు. ఇద్దరు విద్యార్థులు కూడా లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. పరీక్ష రాయవచ్చనే ధైర్యాన్ని వైద్యులు వారిలో కల్పించారు. అడ్వాన్స్ ఫిజియోథెరపీ చేయించి అంబులెన్స్‌లో లోకేశ్వరంలోని కాలేజీకి తీసుకెళ్లి పరీక్ష రాయించారు. పరీక్ష అనంతరం చికిత్స తీసుకున్నారు. ఈ సంద ర్భంగా వైద్యులు ప్రమోద్ చంద్రారెడ్డి, మానస, శివరంజని వసంత్, వికాస్, జ్యోతి, కిరణ్, వేణు, నవీన్‌ను ప్రజాప్రతినిధులు వెంక ట్‌రావు, శ్రీధర్, చిన్నారావు, దత్తు, రాజేశ్, హరికృష్ణ, సురేశ్, స్థానికులు ఆంజనేయులు సన్మానించారు.

**PUBLIC NOTICE**

All the general public hereby informed that **Shaik Noor Hussain S/o. Mohammed Qasim, Occ: Business, R/o.H.No.3-5-1/66, Madina Colony- Bhainsa, Dist. Nirmal, Telangana State** Intended to deposit his title deeds of the over the property of the plot no.45 in Sy.No.341/1 construction on RCC house no.3-5-1/30/107 (Assessment no.1096003461) admeasuring 1500 Sq.feet = 166.66 Sq. yards =139.35 Sq.meters, total plinth area 1117.6 Sq.feet situated at Madina colony Bhainsa town, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: house no.3-5-1/33/E3 of Hurmath Ali, West: road, North: plot no.44 of Abdul Wahed Qureshi, South: road. At present **Shaik Noor Hussain S/o. Mohammed Qasim** in intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice.If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considred. Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO**, Advocate
H.No.1-3-458, Shastrinagar South, Nirmal, Dist.Nirmal, Pin 504106, Cell: 99592 98938.

### సేవలు మరువలేనివి

దస్తురాబాద్,మార్చి 7: పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివని గొడిసేర్యాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం బీ మల్లయ్య అన్నారు. మండలంలో పదవీ కాలం ముగిసిన తాజా మాజీ సర్పంచ్ ఒడిసె పోశవ్వ, ఉపసర్పంచ్ ఒడిసె మాణిక్ రావు, వార్డు మెంబర్లు, పాఠశాల చైర్మన్ కొంద్ర రాజేందర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు వెంక ట్రాజం, రాధిక, శ్రీదేవి, సత్యం పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri.Mohammad Rafeequddin S/o. Mohd.Imamuddin, Occ: Business, R/o.H.No.7-3-29/33, Johra Nagar Colony, Nirmal, Dist. Nirmal, Telangana State** Intended to deposit his title deeds of the over the property of the open plot no.16 (part) in Sy.No.1699 admeasuring 1940.00 Sq. feet=193.00 Sq.yards =161.41 Sq, meters situated at Gajulpet, under the municipality Nirmal, Mandal: Nirmal, Dist. Nirmal, Telangana State which is bounded by East: 8.0 Feet Nala, West: Road, North: Open Land, South: 8.0 Feet Nala. At present **Sri.Mohammad Rafeequddin S/o. Mohd.Imamuddin** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considred. Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO**, Advocate
H.No.1-3-458, Shastrinagar South, Nirmal, Dist.Nirmal, Pin 504106, Cell: 99592 98938.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

■ ముథోల్ ఎంపీడీవో రాములు

ముథోల్, మార్చి 7: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో రాములు సూచించారు. మండలకేంద్రమైన ముథోల్‌లోని మండలాభివృద్ధి కార్యాలయ ఆవరణలో గురువారం ఐకేపీ మహిళలకు ఓటు హక్కు అవగాహనలో భాగంగా ముగ్గులను వేయించారు. రానున్న ఎన్నికల్లో యువతీయువకులు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో స్వీప్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, ఐకేపీ ఏపీఎంతో పాటు, కోఆప్షన్ సభ్యుడు మగ్దూమ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్, మార్చి 7: ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఐకేపీ ఏపీఎం గంగాధర్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో స్వీప్‌పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తిరుపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చిత్రకళ, సీసీలు, అంగన్వాడీ టీచర్లు, వీవోఏలు,తదితరులు పాల్గొన్నారు.



ముథోల్: బహుమతులును అందజేస్తున్న ఎంపీడీవో



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

### క్రీడాకారులకు అభినందన

నిర్మల్ టౌన్.మార్చి 7: జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ కలెక్టరేట్‌లో అభినందించారు. ఇటీవల జార్ఖండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఖేల్ ఇండియాలో ప్రతిభ చూపిన అభినందనీయమని తెలిపారు. ప్రతిభ చూపిన మాధురి ని ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు సౌత్‌జోన్ విభాగంలో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో నిర్విఘ్న, స్వేచ్ఛారెడ్డి, కావేరి, లిఖిత, ఆర్. స్వాతి ప్రశంసా పత్రాలు అందుకోగా వారిని అభినందించారు. వీరు జమ్ము క శ్మీర్‌లో ఈనెల 26 నుంచి జరగనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీవైఎస్‌వో నఫేఖాన్, ప్రత్యేక శిక్షకులు కృష్ణ, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

లక్ష్మణచాంద, మార్చి 7: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన తోకల పోశన్న (70) గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలప్రకారం పోషన్న గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై కనకాపూర్ వెళ్తుండగా, పీచర శివారులోని దుబ్బ రాజేశుడి ఆలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ట్రాక్టర్ ట్రాలీకి తగిలి తలకు తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య తోకల లక్ష్మి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గుంజ శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

### చికిత్స పొందుతూ..

సోన్, మార్చి 7: సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన పీ శ్రీనివాస్ (43) దవాఖాలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సోన్ ఎస్ఐ సంతోషం రవీందర్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. శ్రీనివాస్ ఎటువంటి పని చేయకుండా తిరుగుతూ ఉండేవాడని, భార్య, తల్లి మందలించడంతో మనస్తా పానికి గురై ఈనెల 1న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో, స్థానిక వ్యవసాయ భూమిలో చూడగా పురుగుల మందు తాగి పడి ఉన్నాడు. వెంటనే ఆయనను నిర్మల్‌లోని దవాఖానకు తరలించారు. గురువారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

### సారంగాపూర్‌లో..

సారంగాపూర్, మార్చి 7: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన మయ్యారి రమేశ్(50) రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేశ్ స్వర్ణ ప్రాజెక్టులో లష్కర్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈనెల 4న సాయంత్రం విధులు ముగించుకొని మోటార్‌సైకిల్‌పై ఇంటికి బయల్దేరాడు. జామ్ గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో అదుపుతప్పి పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో 108లో చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### ఒకరి ఆత్మహత్య

సోన్, మార్చి 7: నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మంద పోశెట్టి (46) గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. పోశెట్టికి మూడు నెలల క్రితం ఓ రోడ్డు ప్రమాదం జరగగా, కాలు విరిగింది. దీంతో ఇంటికే పరిమితం కావడంతో మానసికంగా కుంగిపోయి జీవితంపై విరక్తి చెంది, ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఇసుక బహిరంగ వేలం

దిలావర్‌పూర్, మార్చి 7: మండలంలోని కాల్వ వాగులో నుంచి అనుమతి లేకుండా తీసిన ఇసుకను ఇటీవల రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పట్టుకున్నారు. పట్టుబడ్డ ఇసుకకు అధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన కాల్వ గ్రామంలోనే బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ స్వాతి, ఆర్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టుబడ్డ ఇసుక దాదాపు 153 ట్రాక్టర్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక ప్రభుత్వ ధర రూ.1800 పై బడి వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందుగా ఒక ట్రాక్టర్‌కు రూ.900 చొప్పున తహసీల్దార్ పేరిట కార్యాలయంలో, దరఖాస్తుతో పాటు డీడీని సమర్పించి పాల్గొనాలని కోరారు. వేలం దక్కించుకున్న వారు పూర్తి డబ్బులను అదే రోజు డీడీ రూపంలో చెల్లించాలని కోరారు.

### బాసరలో భూముల..

బాసర, మార్చి 7: బాసర సరస్వతీ అమ్మవారి దేవస్థానం వ్యవసాయ భూములు, వివిధ హక్కులను గురువారం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఈవో విజయరామారావు తెలిపారు. బాసర గ్రామ శివారులోని రైల్వేస్టేషన్ సమీపంలో సర్వే నం. 538/3లోని 4.27 ఎకరాల వ్యవసాయ భూమి సాగుకు ఒక ఏడాది కాలపరిమితితో బాసరకు చెందిన మనోహర్ రూ. 27 వేలు, గోదావరి వద్ద సర్వే నంబర్ 438లోని 18.19ఎకరాల భూమిని ఏడాది కాలం పాటు బాసరకు చెందిన సీ సుజిత్ రూ. 3,62,000 వేలంతో దక్కించుకున్నాడు, దేవస్థాన పేర ముద్రించిన, సాదా కండువాలను, జాకెట్ ముక్కల సరఫరాను అనంతుల కేదారి క్లాత్‌స్టోర్స్ వరంగల్, ఒడి బియ్యంలోని ఎండు కుడుకలు, బాదాములు, బరిడి పోకలు, పసుపు కొమ్ములు, వగైరా పోగు చేసుకునే హక్కును గాదేవర్ గోపీసేట్ వేలంలో దక్కించుకున్నారు. ఆలయ చైర్మన్ శరత్ పాఠక్, తదితరులున్నారు.

### పోటీపరీక్షల్లో రాణించాలి

నిర్మల్ అర్బన్, మార్చి 7: విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలపై అవగాహన పెంచుకొని వాటిలో రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో గురువారం డిగ్రీ అనంతరం ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రధాన వక్తలు రమణా గౌడ్, సాయికృష్ణ మాట్లా డుతూ.. డిగ్రీ అనంతరం కెరీర్‌ను వివరించారు. ప్రిన్సిపాల్ భీంరావు, కెరీర్ గైడెన్స్ సమన్వయ కర్త రవి కుమార్, నాగేశ్వర్, రంజిత్ పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ

కడెం, మార్చి 7: కడెం ఎస్ఐగా కృష్ణసాగర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సారంగపూర్ ఎస్ఐగా ఉన్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. కడెం ఎస్ఐగా పని చేసిన కోసన రాజు లోకేశ్వరం ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డికి సిబ్బంది స్వాగతం పలకగా, స్థానిక నాయకులు సత్కరించారు.

సోన్, మార్చి 7: నిర్మల్ రూరల్ ఎస్ఐగా సాయికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత ఎస్ఐ చంద్రమోహన్‌ను సారంగాపూర్‌కు బదిలీ చేయగా, లోకేశ్వరంలో పని చేస్తున్న జీ సాయికుమార్‌ను నిర్మల్ రూరల్‌కు బదిలీ చేయడంతో బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### ఘన సన్మానం

పెంబి, మార్చి 7: పెంబి ఎస్ఐ ఆర్. శంకర్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు అంతా సహకరించాల ని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు గాండ్ల శంకర్, మతీన్, ఇస్మాయిల్, మహేందర్, నరేందర్ తదితరులున్నారు.

కుంటాల, మార్చి, 7 : కుంటాల ఎస్ఐ రజనీకాంత్‌ను గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సనానించా రు. మండల కన్వీనర్ దత్తాత్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైని సాయి, మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

### డిపాజిట్ తగ్గించాలని వినతి

నిర్మల్ టౌన్, మార్చి 7: పట్టణంలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న డీఆర్వో షాపింగ్ మాల్ వద్ద ఖాళీగా ఉన్న దుకాణాలకు దరఖాస్తు రుసుం డిపాజిట్‌ను తగ్గించాలని స్థానిక దళిత సంఘాల నాయకులు గురువారం కార్పొరేషన్ ఈడీ హన్మండ్లుకు వినతిపత్రం అందించారు. టెండరు ద్వారా పొందేందుకు రూ.50వేల డిపాజిట్, రూ. 5వేల రుసుం దళితులకు ఆర్థిక భారం కలుగుతుందని, దీన్ని తగ్గించాలని కోరారు.

### జాబితా విడుదల

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 7: నిర్మల్ జిల్లా భైంసా బస్తీ దవాఖానలో వైద్యాధికారి పోస్టుకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితా విడుదల చేసినట్లు డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ తెలిపారు. అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితా nirmal.telangana.gov.in నందు పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. లిస్టులో ఏమైనా అభ్యంతరాలుంటే అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 13 లోగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

### సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి7: కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని డీపీఎంవో రాజేశ్వర్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట పీహెచ్‌సీలో కుష్టు వ్యాధి సర్వే పై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 11 నుంచి 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### గడువు పొడిగింపు

నిర్మల్ టౌన్, మార్చి 7: గ్రూపు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 12 వరకు గడువు పొడిగిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. గ్రూపు 1 ప్రిలిమ్ పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులు ఆదాయం, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, పాస్‌ఫొటోతో రావాలని సూచించారు.

### నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నిర్మల్ టౌన్, మార్చి 7: పట్టణంలోని పెన్షనర్ల భవనంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న తెలిపారు. హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆసుపత్రి కంటి వైద్య నిపుణులతో నిర్వహించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అవగాహన పెంచుకోవాలి

నిర్మల్ అర్బన్, మార్చి 7: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి అజేష్ కుమార్ అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ జడ్జి భవిష్య, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజలింగం తదితరులున్నారు.

### దత్తాత్రి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

భైంసాటౌన్, మార్చి 7: మండలంలోని దేగాం గ్రామంలో పునర్నిర్మించిన దత్తాత్రి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీంరావు, బాజీ రావు పటేల్, తూమోల్ల దత్తాత్రి, చంద్రకాంత్ పటేల్, కిష్టయ్య, ఎంపీటీసీ సుభాష్ పటేల్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సిరాం సుష్మా రెడ్డి, శివాజీ పటేల్, తదితరులున్నారు.

### అభివృద్ధి పనులకు వినతి

కుంటాల, మార్చి, 7 : గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని లింబా (కే) గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్‌వైకేఎస్ జిల్లా అడ్వైజర్, బోర్డు మెంబర్ మల్లా రెడ్డి, నాయకులు మనోహర్ మెల్ల సాయిలు, ఎర్రోళ్ల రాములు, ముదిరాజ్ కుల పెద్దలు ఆకుల నరేందర్, ఎల్లమోళ్ల శంకర్, ముత్యం, నారాయణ, ఎర్రోళ్ల రాజేందర్, సంఘం సభ్యులు గోనె విఠల్, భూమన్న, గంగారాం పాల్గొన్నారు.

#### పాటల సీడీ ఆవిష్కరణ

భైంసా, మార్చి 7: పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం రాజురాకు చెందిన బరిడె భోజన్న రచించిన పాటల సీడీని గురువారం ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆవిష్కరించారు. దేవోజీ భూమేష్, నిమ్మ రమేశ్, అశోక్, పోతన్న, ప్రవీణ్, దేవేందర్, రమేశ్, తదితరులున్నారు.

### కూలీలకు రూ. 600 చెల్లించాలి

కడెం, మార్చి 7: ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ. 600 చొప్పున కూలి చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ డిమాండ్ చేశారు. కడెం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. బీజేపీ సర్కారు ఉపాధి పనులను ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. ఏడాదికి 200 రోజుల పనిదినాలను కల్పించాలని, పనిముట్లు ఇప్పించాలని పేర్కొన్నారు. ఈ జీఎస్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాకూరి తిరుపతి, దుర్గం నూతన్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నర్సయ్య, తదితరులున్నారు.

### పరీక్షా కేంద్రం తనిఖీ

భైంసా, మార్చి 7: పట్టణంలోని ప్రభుత్వ, వశిష్ట జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పరీక్షా కేంద్రాలను గురువారం డీఐవో పరుశు రాం తనిఖీ చేశారు. రవికిరణ్, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

కుభీర్, మార్చి 7: మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షా కేంద్రా న్ని డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ స భ్యులు జాదవ్ పరుశురాం, వెంకటేశ్వర్లు, రవికిరణ్ గురువారం త నిఖీ చేశారు. ఏర్పాట్లను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ పీ సునీల్ కుమార్, డి పార్ట్‌మెంట్ అధికారి బాలానంద్, స్క్వాడ్ వసీయొద్దీన్ ఉన్నారు.

### 'అల్ఫోర్స్'లో హంగామా



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నిర్మల్ అర్బన్, మార్చి 7: నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో బుధవారం రాత్రి అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, డీఈవో రవీందర్ రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థుల నృత్యాలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### 'దీక్ష'లో జోష్

నిర్మల్ అర్బన్, మార్చి 7: నిర్మల్ పట్టణంలోని దీక్ష డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం స్థానిక ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ గంగారెడ్డి, బోండ్ల రాజేందర్ హాజరయ్యారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్, ప్రమోద్ రావు తదితరులున్నారు.




కార్యక్రమంలో దీక్ష డిగ్రీ కళాశాల విద్యార్థులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311802-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677